# **పత్రికా వివరణ**
## **(ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని అసత్య వ్యాఖ్యలపై ఖండన)**

**తేది.08.08.2017.**

పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రమాదం చేసి ఒక మనిషి మరణానికి కారణమై సీజ్ కాబడిన ప్రైవేట్ బస్సును విడుదల చేయాల్సిందిగా న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను పోలీసులకు అందించినా పట్టించుకోవడం లేదని, వత్తిళ్ళకు లోనై తన బస్సును రిలీజ్ చేయడం లేదని ఒక ప్రైవేట్ ట్రావెల్స్ యజమాని పత్రికా ముఖంగా పోలీస్ శాఖపై చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవి మరియు అసత్య ఆరోపణలను ఖండిస్తూ, వాస్తవాలను పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము.

అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో రిజిస్టర్ అయిన అరెంజ్ ట్రావెల్స్‌కు సంబందించిన బస్సు విజయవాడ ఆటోనగర్ నందు ప్రమాదం చేసి, ఒక వ్యక్తి మరణానికి కారణమైంది. ఆ క్రమంలో పటమట పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా విచారణ చేపట్టిన నేపథ్యంలో సదరు బస్సును యాజమాన్యం వారు అవినీతి మరియు అక్రమ మార్గాల ద్వారా అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో అనుమతులు పొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు అనధికారికంగా స్టేజ్ క్యారియర్‌గా త్రిప్పబడుతుందని తేలింది. ఈ కేసును పటమట పోలీసులు చట్ట ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టడం జరిగింది. ఈ కేసు విచారణలో పోలీసులపై ఎటువంటి ఒత్తిళ్ళు మరియు ప్రలోభాలు లేవు. ఈ కేసు చట్టప్రకారం ప్రజల భద్రతా అంశాలను పరిగణలోకి తీసుకుని విచారణ జరుగుతుంది. ఇప్పటివరకు జరిగిన ఈ కేసు విచారణలో సదరు ట్రావెల్స్ వారు పాల్పడిన చట్ట వ్యతిరేక మరియు నేరపూరితమైన చర్యలు పోలీసుల దృష్టికి వచ్చాయి. **చట్టపరమైన నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ, ముందస్తు జాగ్రత్తలు పాటించకుండా ధనార్జనే ప్రధానంగా ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి సదరు ట్రావెల్స్ సంస్థ అవినీతి చర్యలకు పాల్పడి జాతీయ మరియు రాష్ట్ర వ్యవస్థలను మోసం చేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చాయి.** ఈ కేసు విచారణలో ఉండగా, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అవినీతి ఆరోపణలు వెళ్ళగా వారు విచారణ జరిపి అనధికారికంగా మరియు నియమ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు అనుమతులు ఇవ్వడానికి కారణమైన ముగ్గురు జిల్లా డిటిసి (డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్)లను సస్పెండ్ చేయడంతో పాటు అవినీతి మరియు అక్రమ మార్గాల ద్వారా రాష్ట్రంలో అనుమతులు పొంది, ఇతర రాష్ట్రాలో అనధికారికంగా త్రిప్పబడుతున్న వాహనాల అనుమతులను కూడా ఆ రాష్ట్రం రద్దు చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి సదరు ట్రావెల్స్ యజమాని న్యాయస్థాలను ఆశ్రయించిన క్రమంలో క్రింది కోర్టు మరియు హైకోర్టు వారు ప్రమాదానికి కారణమైన వాహనానికి సంబంధించిన ఒరిజినల్ పత్రాలను పోలీసులకు అందజేయమని తెలియజేయగా అతను ఇప్పటి వరకు సంబంధిత ఒరిజినల్ పత్రాలు పోలీసులకు అందజేయలేదు. న్యాయ స్థానం ఉత్తర్వులను గౌరవించకుండా న్యాయస్థానాలను తప్పుదోవపటిస్తూ మరియు పోలీస్ శాఖపై బురదజల్లుతూ, పోలీసులను భయపెట్టే ప్రయత్నం చేస్తూ, ప్రజలకు తప్పుడు సంకేతాలు అందిస్తూ, తనకు అనుకూలంగా ఉత్తర్వులు పొంది తిరిగి బస్సులను త్రిప్పడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఇటువంటి చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

పోలీస్ శాఖ ఎటువంటి ప్రలోభాలకు మరియు వత్తిళ్ళకు లోనుకాకుండా ఈ కేసును పారదర్శంగా విచారించి నేరస్థులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము.

**అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్**
**సెంట్రల్ జోన్**
**విజయవాడ సిటీ.**